ఆగస్టుకైనా పూర్తయ్యేనా?

కొనసాగుతున్న సీడీఎస్ నిర్మాణ పనులు

- బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యంతో మందకొడిగా పనులు
- ప్రారంభాన్ని పలుమార్లు వాయిదా వేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళితులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారి చరిత్రను భావితరాలకు అందించేందుకు ఉద్దేశించిన దళిత అధ్యయన కేంద్రం (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) నిర్మాణం పూర్తి కావడానికి మరింత సమయం పట్టనుంది. దళితుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, వీరోచిత గాథలు, వివిధ కాలాల్లో ఆ తరగతులు ఎదుర్కొన్న పరిస్థితులు తదితర దళితులకు సంబంధించిన పలు విషయాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసేందుకు ఉద్దేశించిందే దళిత అధ్యయన కేంద్రం. ఇందులో సాధారణ, డిజిటల్ గ్రంథాలయాలు, పురాతన వస్తువులతో పాటు మ్యూజియం, సమావేశాల కోసం 300 మందికి సరిపడేలా ఆడిటోరియం తదితర సౌకర్యాలను కల్పించే లక్ష్యంతో భవన నిర్మాణం ప్రారంభించారు. దళిత సంఘాలు, దళిత మేధావుల సూచనలతో ఈ కేంద్రం ఏర్పాటుకు ముందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ కేంద్రం నిర్మాణానికి 2016 ఏప్రిల్ లో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. అంటే ముందుగా నిర్దేశించుకున్న ప్రకారం అదే సంవత్సరం ఆగస్టు మాసానికల్లా నిర్మాణం పూర్తయి అధ్యయనాల కోసం అందుబాటులోకి రావాలి. అయితే అక్టోబర్ మాసానికిగాని పనులు ప్రారంభానికి నోచుకోలేదు. గత రెండు సంవత్సరాలుగా ఈ కేంద్రం నిర్మాణం పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది. నిర్మాణం పూర్తి కాకపోవడంతో పలుమార్లు దీని ప్రారంభాన్ని వాయిదా వేసిన ప్రభుత్వం ఈ సంవత్సరంలో జనవరిలో ప్రారంభించాలని తిరిగి వాయిదా వేసి జూన్ 2న రాష్ట్రావిర్భావం సందర్భంగా ప్రారంభించాలనుకున్నప్పటికీ సాధ్యం కాలేదు. బోరబండలో రూ.21 కోట్ల అంచనా వ్యయంతో 1550 చదరపు గజాల్లో ఆరు అంతస్తులు, 9శ్లాబ్స్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణాల్లో తొలిసారిగా ప్రీ ఫాబ్రికేటెడ్ విధానాన్ని ఎంచుకున్నారు. ఈ పద్ధతిలో నిర్మాణానికి ఆరు నెలల గడువు సరిపోతుందని అంతా సిద్ధంగా ఉన్న వాటిని తీసుకొచ్చి నిర్మించడమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ నిర్మాణాన్నిజిందాల్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్, ట్రూ బిల్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (జెఎస్పీఎల్ - టీబీటీపీఎల్)లు సంయుక్తంగా చేపట్టేందుకు ఒప్పందం చేసుకున్నాయి. పనులు ప్రారంభమైనప్పటి నుంచి కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులను చెల్లించకపోవడంతో తరచుగా పనులు ఆగుతూ, మందకొడిగా సాగుతున్నాయి. దీనితో సదరు కాంట్రాక్టర్లు పదే పదే నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు గడువు పెంచాలని పదే పదే కోరడం, కాంట్రాక్టర్లు కోరినట్టుగా అనుమతిస్తూ వస్తున్నారు. దాదాపు 90 శాతం వరకు పనులు పూర్తైనప్పటికీ పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు మరోసారి ఆగస్టు మాసానికి గడువు కోరినట్టు సమాచారం. ఇప్పటికే ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు 15 కోట్ల రూపాయలను చెల్లించినట్టు తెలిసింది. మిగిలిన బిల్లుల చెల్లింపు కోసం కాంట్రాక్టర్లు ఎదురు చూస్తుండగా భవన సముదాయంలో మొదట అనుకున్న దానికి అదనంగా 26 అడుగుల అంబేద్కర్ విగ్రహం, ఎలివేషన్, ఫైర్ఎగ్జిట్ వంటి సదుపాయాలను కూడా చేర్చడంతో వీటికి మరో రెండు, మూడు కోట్ల రూపాయలు అదనంగా అవుతుందని అంచనా వేస్తున్నారు.

సీడీఎస్ నిర్మాణ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, చిన్న చిన్న పనులు మిగిలాయని సీడీఎస్ పర్యవేక్షక ఇంజినీర్ కిషన్ తెలిపారు. లిఫ్టులు, వాటర్ ప్రూఫ్ లాంటి కొన్ని పనులే మిగిలాయని, అతి త్వరలోనే ఆ పనులు కూడా పూర్తి అవుతాయని వివరించారు.

పాములు పాలు తాగవు

నాగుల చవితిరోజు పూజల పేరుతో హింసించొద్దు

- స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అటవీ శాఖ ఉన్నతాధికారుల సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాములు పాలు తాగుతాయనే ప్రచారం ఒట్టి మూఢ నమ్మకమని, అలాంటివాటిని నమ్మొద్దని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) పీ.కే.ఝా ప్రజలకు సూచించారు. ఆగస్టు ఐదో తేదీన నాగులపంచమి సందర్భంగా దేవాలయాల దగ్గరకు ఎవరైనా పాములతో వస్తే వెంటనే అటవీ శాఖకు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పాములను పట్టుకుని ఆడించటం, పాలు పట్టడం వన్యప్రాణి చట్టాల ప్రకారం జంతు హింస కిందకు వస్తుందని, అలాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాగుల పంచమి సందర్భంగా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అటవీ అధికారులు అరణ్యభవన్‌లో సోమవారం సమావేశమయ్యారు. దేవాలయాలు, స్కూళ్లు, పంచాయతీ గ్రామసభల వద్ద పాములపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తామని పీకే ఝా తెలిపారు. పాములను పట్టేవారు వాటి నోటికి కుట్లు వేసి హింసిస్తారని, అందువల్ల అవి చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. పాములను పట్టుకుని హింసించే వారి వివరాలను అటవీ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 5364 కు తెలపాలని కోరారు. ఈ నెల 29న ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తో పాటు, అన్ని జిల్లాల్లో పులుల సంరక్షణ మీద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. హరితహారం కొనసాగుతున్న తీరు, వివిధ ప్రాంతాల్లో మొక్కల లభ్యత, రక్షణ చర్యలపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అడిగిన సమాచారంపై అధికారులు స్పష్టత ఇచ్చారు. ఇటీవల పామును పట్టుకునే క్రమంలో అదే పాము కాటుకు గురై మరణించిన ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు ధనుష్ అలియాస్ శ్రీనివాస్‌కు సమావేశం నివాళి అర్పించింది. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ ఆర్.శోభ, అదనపు పీసీసీఎఫ్ మునీంద్ర, హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీఎఫ్ఓ పూజారి వెంకటేశ్వర్లు, ఓఎస్డీ శంకరణ్, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ అవినాశ్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రతినిధి ఫరిదా తంపాల్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ కుంభకోణంలో పెద్దల ప్రమేయం

- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- రౌండ్ టేబుల్‌లో వక్తలు

మాట్లాడుతున్న శ్రీనివాస్

నవతెలంగాణ- సిటీబ్యూరో

ప్రభుత్వ పెద్దల ప్రమేయంతోనే ఈఎస్ఐలో భారీ కుంభకోణం జరిగిందని పలువురు వక్తలు అన్నారు. ఈఎస్ఐలో వందల కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చినా ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కుంభకోణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈఎస్ఐ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు ఆరు నెలల కిందటే నివేదిక ఇచ్చినా, చర్యలు తీసుకోవడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. మందుల కొనుగోలులో అప్పటికప్పుడే పుట్టుకొచ్చిన కంపెనీలతో వందల కోట్ల రూపాయల లావాదేవీలు ఎలా నిర్వహిస్తారని, అందులో 100-300 శాతం అధిక రేట్లకు మందులను ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ఈఎస్ఐ ఆస్పత్రుల్లో డూప్లికేటు పేషెంట్లను సృష్టించి, వారికి మందులు పంపిణీ చేసినట్టుగా రికార్డులు తయారు చేయడం వెనుక ఉన్నతాధికారుల, ప్రభుత్వ పెద్దల పాత్ర ఉన్నట్టు స్పష్టమవుతోందని చెప్పారు.

సీపీఐ నగర సమితి కార్యదర్శి ఇ.టి నరసింహా మాట్లాడుతూ.. ఈఎస్ఐ కంభకోణం విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును చూస్తే.. ప్రభుత్వంలోని పెద్దలపై కూడా అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈ విషయంపై కార్మికులు, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ నగర కార్యదర్శి నరసింహా మాట్లాడుతూ.. కేంద్ర కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సీఐటీయూలను ఆస్పత్రి డెవలప్‌మెంట్ కమిటీ (హెచ్‌డీసీ)ల నుంచి అకారణంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల్లోనూ కనీస సౌకర్యాలు లేక సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

ఐఎఫ్‌టీయూ నగర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ మాట్లాడుతూ.. మెడికల్ మాఫియా వైద్యాన్ని వ్యాపారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కమీషన్ల కోసం నాసిరకం వస్తువులు, నాణ్యత లేని వస్తువులను కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల వాటాతో ఏర్పాటైన ఈఎస్ఐ సంస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు.

సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో థైరాయిడ్ పరీక్షను తొలగించారని చెప్పారు. సనత్‌నగర్ ఆస్పత్రిలో సిటీస్కాన్ టెస్ట్‌కు 20 రోజులు ఎదురు చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈఎస్ఐలో జరిగిన భారీ కుంభకోణం విషయంలో కార్మికులు, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించాలని, కార్మిక శాఖ మంత్రికి మెమోరాండం ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం.దశరథ్, సీఐటీయూ నాయకులు వాణి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై 24న రౌండ్‌టేబుల్ : సీపీఐ(ఎం)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మున్సిపల్ చట్టంలో మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. దీనివల్ల ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్లు కేటాయించిన తర్వాత బీసీ రిజర్వేషన్లకు కోత పడుతుందని పేర్కొంది. బీసీ రిజర్వేషన్లను తగ్గించే ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయని తెలిపారు. కానీ రిజర్వేషన్ తగ్గింపుపై హైకోర్టు, సుప్రీం కోర్టుల తీర్పులను ప్రభుత్వం ప్రస్తావిస్తోందని పేర్కొన్నారు. దీంతోపాటు బీసీ రిజర్వేషన్లను ఏబీసీడీఈ వర్గీకరణ చేయాలనే హైకోర్టు ఆదేశాల విషయంపై ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో వామపక్షాలు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరించొద్దు

- భెల్ కంపెనీ ముందు సీఐటీయూ నిరసన

నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ - రామచంద్రాపురం

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయొద్దని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని భెల్ కంపెనీ మెయిన్ గేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ భెల్ కంపెనీ అధ్యక్షులు రమణమూర్తి మాట్లాడుతూ.. భెల్‌లో 5 శాతం వాటా పేరుతో ఓఎఫ్ఎస్ ప్రకారం అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. పబ్లిక్ సెక్టార్ కంపెనీలను నిర్వీర్యం చేసే ఈ పద్ధతిని ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భెల్ కంపెనీ పరిరక్షణకు, కార్మికుల శ్రేయస్సు కోసం ఆహర్నిషలూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, శ్రీనివాస్, భాషా, కుమారస్వామి, ప్రభాకర్, రమేశ్, సతీష్, వీరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ALPHA GEO (INDIA) LIMITED
(CIN: L74210TG1987PLC007580)
Regd. Office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad - 500 001
Corporate Office: Plot No. 1, Sagar Society, Road No. 2, Banjara Hills, Hyderabad - 500 034,
Tel: 040-2355 0502 / 503, Fax: 040-2355 0238
Email: info@alphageoindia.com, Website: www.alphageoindia.com

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the following share certificate issued by the Company has been reported to be lost/misplaced and the registered holder has applied for the issue of duplicate certificate:

S. No	FolioNo(s)	Name of the Shareholder	Share Certificate No.	Distinctive Nos. From	Distinctive Nos. To	No. of Shares
1	0021870	Satyanarayana Raju R	16644	4187635	4187734	100

The Public hereby cautioned against purchasing or dealing in any way with the above share certificate. Any person(s) who has/have any claim(s) in respect of the said share certificate should lodge such claim(s) with the Company at its Corporate Office address given above within 15 days of publication of this notice, after which no claim will be entertained and the Company will proceed to issue duplicate share certificates.

Place: Hyderabad
Date: 19.07.2019
For Alphageo (India) Limited
Deepa Dutta, Company Secretary

సిండికేట్ బ్యాంక్ SyndicateBank
రీజనల్ కార్యాలయం-1: 6-3-915, హెచ్ఎండబ్ల్యుఎస్ & ఎస్ఎబి బిల్డింగ్, వెస్ట్ బ్లాక్, 2వ అంతస్తు, పైరవాబాద్, హైదరాబాద్-500004.

స్వాధీనతా ప్రకటన
చట్టం-రూల్-8(1) క్రింద అనుబంధం-4)

ఎవైతే, క్రింది సంతకందారు సిండికేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: 10.04.2019 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత మరియు ఆస్తి యజమాని/హామీదారును సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన రూ.15,73,477.22 పై.ల మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది.
రుణగ్రహీత ఇ. శివ కుమార్ మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఆస్తి యొక్క యజమాని మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని 17 జులై, 2019న స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి ఆస్తి యజమాని మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది సిండికేట్ బ్యాంక్, పత్తెర్‌గట్టి శాఖ, హైదరాబాద్ వారికి రూ.15,73,477.22 పై.లు మరియు 01.04.2019 నుండి చెల్లించు తేది వరకు దానిపై వడ్డీ, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకులోబడి ఉంటుంది.
స్థిరాస్తి వివరణ (ఎ. శివ కుమార్‌చే స్వంతమైన ఆస్తి):
చత్తా బజార్, హైదరాబాద్ పట్టణం దిన్న స్పేస్ 12 1/2 చ.గ.లు లేదా 10.00చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ఒక రూము కలిగియున్న ఎం.సి.హెచ్.నం.22-8-66/26గల ఒక దిన్న ఇల్లు మరియు సరిహద్దులు: ఉత్తరం: 16' వెడల్పు ఉమ్మడి లేన్, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: పొరుగువారి ఆస్తి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 17.07.2019
సం/- అధీకృత అధికారి
సిండికేట్ బ్యాంక్, రీజనల్ ఆఫీసు-1, హైదరాబాద్.

TCI FINANCE LTD. Money matters
రిజిస్టర్డు & కార్పొరేట్ ఆఫీస్: ప్లాట్ నం.20, సర్వే నం.12, 4వ అంతస్తు కొత్తగూడ,కొండాపూర్, హైదరాబాద్-500084, తెలంగాణ, ఇండియా.
Ph.: 040 - 7120 4284 | Fax: 040 - 2311 2318
E: investors_tcif@gati.com | www.tcifli.in | CIN: L65910TG1973PLC031293

45వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారము మరియు పుస్తకం ముగింపు తేదీల ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయదునది ఏమనగా 45వ ఎజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు ప్లాట్ నం.20, సర్వే నం.12, రెయిన్‌లో విల్లెన్స్ హాస్టిటల్ దగ్గర, కొత్తగూడ, కొండాపూర్, హైదరాబాద్-500084 వద్ద ఆగస్టు 14, 2019 బుధవారం రోజున ఉ.11:00గం.లకు కంపెనీ యొక్క 45వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) నిర్వహించబడును.
ఆర్థిక సంవత్సరం 2018-19 కొరకు వార్షిక రిపోర్టు మరియు 45వ ఎజిఎం యొక్క నోటీసును సభ్యులందరికీ పంపబడినది. కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 91 మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఓబ్లిగేషన్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42వ అనుసరించి, కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ఎజిఎం నిమిత్తం బుధవారం, ఆగస్టు 7, 2019 నుండి బుధవారం 14 ఆగస్టు, 2019 (రెండు రోజులతోకలిపి) మూసివుండును.
కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 108 అనుసరించి, సవరించినట్లుగా ("ది రూల్స్") మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఓబ్లిగేషన్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 ప్రకారము, ఎలక్ట్రానిక్ విధానము ("ఇ-ఓటింగ్") ద్వారా 45వ ఎజిఎం వద్ద సభ్యులు వారి ఓటు హక్కును వినియోగించుటకు కంపెనీ ఏర్పాటు చేసింది మరియు కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్ ("కార్వీ") ద్వారా కల్పించినట్లు ఇ-ఓటింగ్ సర్వీసులు ద్వారా వ్యాపార నిర్వహణ జరుగును.

ఎ. ఇ-ఓటింగ్ యొక్క ప్రారంభ తేది మరియు సమయం: 9 ఆగస్టు, 2019న ఉ.9.00 గం.లకు(భా.కా.ప్ర)
బి. ఇ-ఓటింగ్ ముగింపు తేది మరియు సమయం: మంగళవారం, 13 ఆగస్టు, 2019 సా.5.00 గం.లకు (భా.కా.ప్ర)
సి. ఓటు అర్హత నిర్ణయించుటకు కటాఫ్ తేది: ఎలక్ట్రానిక్ విధానం ద్వారా బుధవారం, 7 ఆగస్టు, 2019
డి. కటాఫ్ తేది అనగా., బుధవారం, 7 ఆగస్టు, 2019 నాటికి వాటాలు కలిగియుండి మరియు సమావేశపు నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యునిగా మారిన ఎవరైనా వ్యక్తి, investors_tcif@gati.com కాకీతో evoting@karvy.com కు దిని ఐడి మరియు స్టైంట్ ఐడి/పోలియో నం. తెలియజేస్తూ ఇ-మేయిల్ పంపుటద్వారా ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డును పొందవచ్చును. అయితే, ఇ-ఓటింగ్ కొరకు మెసర్స్ కార్వీతో ఒకవేళ మీరు ఇదివరకు నమోదుచేసి ఉంటే, మీ ఓటు హక్కును వినియోగించుటకు మీ ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డును ఉపయోగించుకోవచ్చును.
ఇ. 13 ఆగస్టు, 2019న సా.5.00గం.ల తరువాత ఇ-ఓటింగ్‌కు అనుమతించబడదు.
ఎఫ్. బ్యాలెట్ పేపర్ (పోల్) ద్వారా ఓటింగ్ సదుపాయాన్ని ఎజిఎం వద్ద కూడా అందుబాటులో ఉంటుంది. సమావేశానికి హాజరగు సభ్యులు, ఇ-ఓటింగ్ ద్వారా ఇదివరకు వారి ఓటును వినియోగించుకోనివారు, సమావేశంలో వారి హక్కును వినియోగించువచ్చును.
జి. ఇ-ఓటింగ్ ద్వారా వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్న సభ్యులు కూడాను సమావేశానికి హాజరు కావచ్చును, కాని ఎజిఎం వద్ద మళ్ళీ ఓటింగ్‌కు అనుమతించబడరు.
హెచ్. ఎవరైనా వ్యక్తి, కటాఫ్ తేది నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీస్ ద్వారా నిర్వహించబడుచున్న బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో రికార్డుకాబడిన పేరుగల వారు మాత్రమే, ఎజిఎం వద్ద ఇ-ఓటింగ్ సదుపాయాన్ని పొందు హక్కు కలిగియుండరు.
ఐ. 45వ ఎజిఎం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcifl.in మరియు మెసర్స్ కార్వీ వెబ్‌సైట్ అనగా http://evoting@karvy.com పై కూడా అందుబాటులో ఉండును.
జె. ఏవేని విచారణల విషయంలో, సభ్యులు తరచుగా అడిగిన ప్రశ్నలు (FAQs) సరిచూసుకోవచ్చును మరియు "ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్" మెసర్స్ కార్వీ వెబ్‌సైట్ అనగా https://evoting@karvy.com యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద లభించును లేదా మెసర్స్ కార్వీ టోల్ ఫ్రీ నం: 1-800-34-54-001పై సంప్రదించండి లేదా శ్రీ. మన్మోహన్ మొసినుద్దీన్, సీనియర్ మేనేజర్, కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్, కార్వీ సెలెనియం టవర్ బి, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032, ఇమేయిల్ ఐడి: evoting@karvy.com, టెలి నం: 040-6716 1562 వారిని సంప్రదించవచ్చును.

For TCI FINANCE LIMITED
శ్రీప్రియ సోని
కంపెనీ సెక్రటరీ
M.No.: A46395
ప్రదేశం: హైదరాబాద్
తేది: 22.07.2019

IDFC ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN: L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెయంటార్ టవర్స్, 6వ అంతస్తు, హాల్టింగ్స్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031,
Tel: +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022.

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన)

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీచూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇరుగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఎగా వర్గీకరించబడినవి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతల పేరు	13(2) ప్రకటన ప్రకారం బకాయిలు	నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్ వివరాలు
1.	21314031	హౌస్ లోన్	1. పవన్ కుమార్ కార్య 2. పరేశ్ కుమార్ కార్య	Rs. 30,45,844.79	09/07/2019	అబిడ్స్, హైదరాబాద్ టి.ఎస్ పద్మగల "సురభి శారధా కాంప్లెక్స్"లో 26చ.గ.ల విస్తీర్ణం విదదీయలేని స్థల భాగంతోపాటు సరాసరి ఉమ్మడి ఏరియాలు, బాల్కనీలు, కారిడార్ మరియు మందపు గోడలతోసహా 1994చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో మూడవ అంతస్తు పై మున్సిపల్ నం.4-1-969/7 & 970